బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

- కోమటి చెరువు పై మార్నింగ్ వాక్ చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, మే 1: సిద్దిపేట కోమటి చెరువు రూబీ నెక్లెస్ రోడ్డు పై బుధవారం మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాక్‌కు వచ్చినవారిని పలకరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలోనూ మార్నింగ్ వాక్ చేసి వాకర్స్‌ను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆచార్య జయశంకర్ స్టేడియంలో కొనసాగుతున్న సమ్మర్ క్రికెట్‌కు సందర్శించారు. మైదానంలోకి వెళ్లి కాసేపు క్రికెట్ ఆడారు. కాంచిట్ చౌరస్తాలోని గోకుల్ అల్లం చాయ్ సెంటర్‌లో టీ తాగారు. అక్కడికి వచ్చిన అందరినీ ఆత్మీయంగా పలకరించారు. సిద్దిపేటలో ప్రత్యేకమైన చాయ్ దుకాణం ఉండడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

మార్నింగ్ వాక్ లో వాకర్స్‌తో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

సిద్దిపేటరూరల్ : రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

ములుగు : కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మిరుదొడ్డి : కొండాపూర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని రైతును కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ జోరు

- ప్రచార పర్వంలో గులాబీ దళం
- దూసుకుపోతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- ఇంటింటి ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం జిల్లాలోని ఆయా పట్టణాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ గెలుపు ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను నేడు ప్రజలకు చేరువచేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతు బీమా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే1

మర్కూక్ : ఎర్రవల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్గల్ : సీతారంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తొగుట : వెంకట్రావుపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

హుస్నాబాద్‌టౌన్: 15వ వార్డులో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లకు విన్నవిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న



అక్కన్నపేట: పెద్దతండాలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి: బెజ్జంకిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దుబ్బాక టౌన్ : దుబ్బాక 18వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న గన్నె భూంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



గజ్వేల్ : కొల్గూర్‌లో ఓటు అడుగుతున్న మాదాసు శ్రీనివాస్, గొడుగు స్వామి

గజ్వేల్ : 16వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ భాగ్యలక్ష్మీదుర్గాప్రసాద్

జగదేవ్‌పూర్: మునిగడపలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మేనకోడలు శాలినిరెడ్డి

సిద్దిపేట టౌన్: సిద్దిపేట 42 వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



సిద్దిపేట: పట్టణంలోని 41 వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు

సీఎం పర్యటన పై అధికారులకు సీపీ దిశానిర్దేశం

మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, మే 1 : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సిద్దిపేట జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో సిద్దిపేట సీపీ బి.అనురాధ పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం పటిష్ట బందోబస్తుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిద్దిపేట పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా నుంచి రోడ్ షో అనంతరం మోడల్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సర్కిల్ వద్ద పబ్లిక్ మీటింగ్ ఉన్నందున వాహనాల పార్కింగ్, వీఐపీ రూట్ కాన్వాయ్ తదితర ప్రదేశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తే దేశంలో బాంబుల మోత

గజ్వేల్, మే 1: పొరపాటున ఈ దేశంలో కాంగ్రెస్ గెలిస్తే పటాకులు పేలినట్లు నిత్యం బాంబులు పేలుతాయని, అదే నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటే దీపావళి పండుగ రోజు సంప్రదాయ పటాకులు మాత్రమే పేలుతాయని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బుధవారం నిర్వహించిన ఓబీసీ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. లుంబినీ పార్కు, గోకుల్‌చాట్, తాజ్ హోటల్‌లో మాదిరిగా బాంబులు పేలాలా, పాకిస్తాన్ వాళ్లు వచ్చి మన దేశం మీద, సైనికులపై బాంబులు వేయాల్నా అందరూ ఆలోచించాలన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తామని, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను కాపాడుతామని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఓబీసీలు, దళితులకు, గిరిజనులకు ఇచ్చిన రిజర్వేషన్లకు గుంజుకొని మైనార్టీలకు ఎవరైనా ఇస్తే వాటిని కచ్చితంగా బీజేపీ రద్దు చేస్తుందని రఘునందన్ రావు పేర్కొన్నారు. అమిత్ షా చెప్పిన విషయాలపై ఫేక్, దొంగ వీడియోలు తయారు చేసి కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ సాక్షాత్తు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఊర్లలో పంచారన్నారు. దొంగ వీడియోలు తయారుచేసిన వారిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారని, ఫేక్ వీడియోలు తయారుచేస్తే ఢిల్లీ పోలీసులు వచ్చారని, అది రేవంత్‌రెడ్డా, రవ్వంతరెడ్డా ఎవరైనా వదిలేది లేదన్నారు. ఎన్నికలు ఉన్నాయని విడిచిపెట్టారని, ఎన్నికలు పూర్తయిన తరువాత బరాబర్ గుంజుకుపోతామన్నారు. చూస్తే గింతంత ఉన్న నిన్ను గుంజుకపోవడానికి ఇద్దరు కానిస్టేబుళ్లు చాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎద్దేవా చేశారు.

అంగన్‌వాడీలో గడువు ముగిసిన పాల ప్యాకెట్లు

గజ్వేల్, మే 1: అంగన్‌వాడీ కేంద్రానికి గడువు ముగిసిన పాలప్యాకెట్లు పంపిణీ చేయడంతో తల్లిదండ్రులు గుర్తించి సోషల్ మీడియాలో షేర్ చేశారు. గజ్వేల్ పట్టణ సమీపంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వేములఘాట్ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామానికి చెందిన ఓ చిన్నారి తల్లికి గడువు ముగిసిన రెండు పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ పాల ప్యాకెట్లను గతేడాది అక్టోబర్ 27న ప్యాకింగ్ చేయగా ఏప్రిల్ 23, 2024 వరకు గడువు ఉంది. అయినా వాటినే చిన్న పిల్లల కోసం బుధవారం ఉదయం పంపిణీ చేయడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ బొమ్మపై స్టిక్కర్ వేసిన అధికారులు గడువు ముగిసిన తేదీని ఎందుకు చూడలేక పోయారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



చిన్నారులకు ఇచ్చిన గడువు ముగిసిన పాల ప్యాకెట్

ఇదే విషయంపై సూపర్‌వైజర్ శ్రీలక్ష్మితో మాట్లాడగా గడువు ముగిసిన పాల ప్యాకెట్లు పంపిణీ చేసింది వాస్తవమేకానీ ఎక్కడ తప్పిదం జరిగిందో తెలుసుకుంటున్నామని తెలిపారు.

టెన్త్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

సిద్దిపేట అర్బన్, మే 1 : టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్-2 పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్-2లో మొత్తం 15 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. 18 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 17 మంది 9.7 జీపీఏ సాధించారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత మల్లెంపాటి శ్రీధర్, విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో 'ఆనంద బాలసదనం' ప్రభంజనం

కొండపాక(కుకునూర్‌పల్లి), మే1: కొండపాకలోని ఆనంద నిలయం ఆవరణలోని ఆనందబాలసదనం విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభకనబర్చారు. ఈ సంవత్సరం టెన్త్ పరీక్షల్లో ఆనందబాలసదనం నుంచి నలుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ మెరుగైన జీపీఏ పాయింట్లు సాధించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన కోన మహేశ్, నారాయణఖేడ్ మండలం కారముంగితండాకు చెందిన రాథోడ్ రాహుల్ నాయక్ 9.5 జీపీఏ సాధించగా నారాయణఖేడ్ మండలం నాగులగిద్దతండాకు చెందిన రాథోడ్ సచిన్ 9.3జీపీఏ, సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లికి చెందిన సిద్ధంకి సాయితేజ 8.8 జీపీఏ సాధించారు. ఆనంద నిలయం బాలసదనం నిర్వాహకులు బుధవారం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్ రాహుల్ (9.5)

కె. మహేశ్ (9.5)

ఆర్. సచిన్ (9.5)

సాయితేజ (8.8)

శిశువుకు తల్లిపాలే శ్రేయస్కరం

సిద్దిపేట, మే 1: శిశువుకు తల్లిపాలే శ్రేయస్కరమని, పుట్టిన శిశువుకు ముర్రుపాలు పట్టించాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ సూచించారు. బుధవారం సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ దవాఖానను ఆయన తనిఖీ చేశారు.ఎస్ఎన్‌సీయూ కేర్ సెంటర్‌లో ఉన్న చిన్నపిల్లలకు స్వయంగా హెల్త్ చెకప్ చేశారు. అనంతరం దవాఖాన సూపరింటెండెంట్‌తో సమావేశమయ్యారు.కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ డైరెక్టర్ విమలాథామస్, సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్‌తోపాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.



ఎస్ఎన్‌సీయూ సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మే1: ఎండాకాలంలో గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మల్లన్నగుట్టతండా, లద్నూర్ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను ఎంపీటీసీలు ఇస్లావత్ నముక్, గుజ్జుక సమ్మయ్య అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బావుల వద్ద కింది కి వేలాడే విద్యుత్ తీగలను సరిచేయాలని జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. లద్నూర్‌లో విద్యుత్ మరమ్మతుల కోసం రూ.1500 తీసుకున్న లైన్‌మెన్‌కు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ, జడ్పీటీసీలు ఎంపీడీవో రామ్మోహన్ ఆదేశించారు. జాలపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వలేదని ఎంపీటీసీ చెట్కూరి కల్యాణి సభ దృష్టికి తీసుకువచ్చారు.ప్రత్యేకాధికారి సీతారామ్, తహసీల్దార్ అనంతరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంల చెకింగ్ పనులను పరిశీలించిన కలెక్టర్

పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

సిద్దిపేట అర్బన్, మే 1 : సిద్దిపేట కలెక్టరేట్ పక్కన గల ఈవీఎం గోడౌన్‌లో జరుగుతున్న ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు ఈవీఎంలు భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గోడౌన్ చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.

ఆస్తిపన్ను వసూళ్లలో సిద్దిపేట టాప్

సిద్దిపేట, మే 1 : ఆస్తి పన్ను వసూలు చేయడంలో సిద్దిపేట మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి తెలిపారు. బుధవారం ఆమె మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడారు. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను ఐదు శాతం రిబేట్ ఇవ్వడంతో సిద్దిపేట మున్సిపాలిటీ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం 35,625 అసెస్మెంట్లు , రూ. 13.57 కోట్ల వసూలు డిమాండ్ ఉండగా రూ.5.84 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు.

బచ్చాయిపల్లిలో ఐకేపీ కేంద్రం ప్రారంభం

సిద్దిపేటరూరల్,మే1: సిద్దిపేట రూరల్ మండలంలోని బచ్చాయిపల్లిలో బుధవారం ఐకేపీ సెంటర్ ప్రారంభమైంది. రైతులు సకాలంలో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి హమాలీలకు సహకరించాలని నిర్వాహకులు కోరారు.

బెల్ట్‌షాపులపై పోలీసుల దాడి

సిద్దిపేటరూరల్, మే 1: సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడకలో పుష రాజయ్య, బయలు తిరుపతిరెడ్డి కిరాణా దుకాణాల్లో మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 18.870 లీటర్ల బీరు, విస్కీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గజ్వేల్, మే 1: పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఐదు రోజులు బ్రహ్మోత్సవాలు కొనసాగనుండగా బుధవారం ఉదయం నుంచి వేదపండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి శ్రీసీతారామ ఉమామహేశ్వరుల కల్యాణం జరుగనున్నది. ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

హిమగిరుల్లో అన్నదానం దైవ సంకల్పం

సిద్దిపేట టౌన్,మే 1 : హిమగిరుల్లో అన్నదానం చేయడం దైవ సంకల్పంగా భావిస్తున్నామని సిద్దిపేట కేదార్‌నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు చీకోటి మధుసూదన్ అన్నారు. సిద్దిపేట దాసాంజనేయ స్వామి ఆలయంలో కేదార్‌నాథ్ యాత్ర గోడ పత్రికను బుధవారం సేవా సమితి ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ నెల 3న సిద్దిపేట శరభేశ్వర దేవాలయంలో శివకల్యాణం జరిపించి కేదార్‌నాథ్‌కు వెళ్లే ఆహార పదార్థాల వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. స్వామి కల్యాణంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఈనెల 10 నుంచి కేదార్‌నాథ్‌లో అన్నదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు రత్నాకర్, శరభయ్య, నవీన్‌కుమార్, రాములు, శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేటి నుంచి కల్యాణ మహోత్సవం

కొండపాక, మే 1 : మండలంలోని దుద్దెడలో గురువారం నుంచి ఈనెల 4వ తేదీ వరకు ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లి కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాకిపడిగే వారితో కథ చెప్పించడంతో పాటు అన్నదానం చేయనున్నట్లు వారు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పట్టుకున్న పోలీసులు

హుస్నాబాద్, మే 1: హుస్నాబాద్‌లో ఇటీవల ఇద్దరు వ్యక్తులు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకోగా హుస్నాబాద్ పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీతో పట్టుకొని బుధవారం సదరు వ్యక్తులకు అందజేశారు. హుస్నాబాద్ పట్టణంలోని ఆరెపల్లికి చెందిన దొంతరవేని సతీశ్, అక్కన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన లకావత్ మోహన్ మొబైల్ ఫోన్లు పోగొట్టుకొని హుస్నాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఐఎంఈ నంబర్‌ను సీఈఐఆర్ యాప్‌లో ఎంట్రీచేసిన పోలీసులు ఆ రెండు ఫోన్లు వాడుతున్న వారి అడ్రస్ కనిపెట్టారు. వాటిని స్వాధీనం చేసుకొని ఎస్సై మహేశ్ బాధితులకు అప్పగించారు.